క్లుప్తంగా

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ టౌన్: సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలో సీఐటీయూ జెండాను సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, జక్కల రవికుమార్, పెరిక కృష్ణ, పేర్ల సంజీవ, దర్శనం ఎల్లమ్మ, కత్తుల పద్మ, మేడి సుగుణమ్మ, రామలింగయ్య, తీగల ఎల్లమ్మ, బొప్పని శ్రీను పాల్గొన్నారు.

పవర్‌లూమ్ కార్మికుడికి చేయూత



మందులు అందజేస్తున్న నాయకులు

నల్లగొండ: పట్టణానికి చెందిన పవర్‌లూమ్ కార్మికుడు అనుమాల శ్రీనివాస్ పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ శుక్రవారం సంఘం తరఫున రూ.10,500 విలువ చేసే మందులను శ్రీనివాస్ ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, ఉపాధ్యక్షుడు గంజి రామలింగం, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు పున్న రమేష్, వనం చంద్రశేఖర్, మూడా వేణు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా శ్రీను

మునుగోడు: సీపీఐ మునుగోడు మండల కార్యదర్శిగా చాపల శ్రీను మూడోసారి ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని సింగారం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల 15వ మహాసభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆయనతోపాటు మరో 13 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

లింక్ రోడ్లు అభివృద్ధి చేయాలని రాస్తారోకో

మునుగోడు : మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి చొల్లేడుకు, అదేవిధంగా చీకటిమామిడి నుంచి పలివెల గ్రామానికి గల లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం చీకటిమామిడి గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే కావాలనే తమ గ్రామానికి గల లింక్ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో శివన్నగూడ ఎఫ్ఎస్‌సీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ముగిసినట్లు శివన్నగూడ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నరసింహ శుక్రవారం తెలిపారు. కొనుగోలు కేంద్రంలో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరిగేందుకు సహకరించిన అధికారులకు, సంఘం డైరెక్టర్లకు, లారీ అసోసియేషన్ సభ్యులకు, రైస్ మిల్లర్లకు రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని తొండల్వాయి గ్రామానికి చెందిన చింత సహదేవులు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో రూ.5 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని సహదేవులు కుటుంబ సభ్యులకు శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు బింగి మహేష్ అందజేశారు. కార్యక్రమంలో చింత శివశంకర్, సునీల్, విజయ్, సతీష్, విక్రమ్‌లు ఉన్నారు.

వేసవి శిబిరంలో అల్పాహారం పంపిణీ

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవి శిబిరం ఉల్లాసంగా కొనసాగుతోంది. ఈ శిబిరాన్ని స్థానిక మాజీ సర్పంచ్ ఏకుల కవిత శుక్రవారం సందర్శించి విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలపాటలు, కథలు, చక్కగా మాట్లాడే నైపుణ్యాలను నేర్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహమూర్తి, కల్పన పాల్గొన్నారు.

నేడు 'చలో వరంగల్'

చిట్యాల: పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుని ఢిల్లీ నుంచి వరంగల్‌కు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలికేందుకు మాదిగలంతా 'చలో వరంగల్' కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. లక్షలాదిగా తరలివచ్చి స్వాగతం పలికి ఎమ్మార్పీఎస్ నాయకుల ఐక్యత చాటాలన్నారు.

వాహనదారులకు తప్పని పాట్లు



చిన్న బ్రిడ్జిని తొలగించడంతో నిలిచిపోయిన రాకపోకలు



ట్రాఫిక్ మళ్లించేందుకు రోడ్డుపై ఏర్పాటు చేసిన బోర్డు

- బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు మొత్తం ఒకేసారి తవ్విన కాంట్రాక్టర్
- నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో రాకపోకలకు అంతరాయం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రధాన రోడ్డు మొత్తం ఒకేసారి తవ్వడంతో వాహనదారులకు పాట్లు తప్పడంలేదు. గతంలో ఉన్న బ్రిడ్జిని తొలగించి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా 20 ఫీట్ల వరకు వెడల్పు పెంచాలని ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. దాంతో సంబంధిత కాంట్రాక్టర్ బ్రిడ్జిని ఒకేసారి మొత్తం తవ్వి పెట్టడంతో నల్లగొండ పట్టణం నుంచి మిర్యాలగూడ వైపు, అటు నుంచి ప్రకాశం బజారు వైపు వెళ్లే వాహనదారుల నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఒకవైపు బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసిన తరువాత మరో వైపు రోడ్డు తవ్వితే వాహనదారులకు ఇలాంటి ఇబ్బందులు ఉండేవి కావు. కానీ ఒకేసారి మొత్తం రోడ్డును తవ్వడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. భారీ వాహనాలను కలెక్టర్ కార్యాలయం నుంచి పెద్ద బండ వైపు మళ్లిస్తున్నా... చిన్నకార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు కాలనీలోని గల్లీ రోడ్ల నుంచి వెళ్లాల్సి వస్తోంది. అవి కూడా సరిగ్గా లేకపోవడంతో వాహనదారులు తంటాలు పడుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేవరకు తిప్పలు..

ప్రధాన రోడ్డుపై బ్రిడ్జి నిర్మించే సమయంలో మొదట ఒకవైపు పూర్తి చేసిన తరువాత మరోవైపు రోడ్డు తవ్వి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తుంటారు. ఇక్కడ మాత్రం సంబంధిత అధికారులు ఆ దిశగా ఆలోచించకుండా కాంట్రాక్టర్ ఎలా చేస్తే దానికే తల ఊపడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. నిత్యం వేల మంది ప్రయాణించే ఈ ప్రధాన రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు తిప్పలు తప్పేలా లేవని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



బ్రిడ్జి నిర్మాణం కోసం ఒకేసారి రోడ్డంతా తవ్వడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఒక వైపు బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తే ఇబ్బందులు వచ్చేవి కావు.
– హమీనొద్దీన్, ఉద్యోగి, నల్లగొండ

చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది



రోడ్డు మార్గం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. దారి లేకపోవడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు మొత్తం ఒకేసారి తొలగించారు. కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.
– సుజాత, చిరువ్యాపారి

శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి

- ఎస్పీ శరత్ చంద్రపవార్



మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ: బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మత పెద్దలతో శుక్రవారం నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈద్గా ప్రాంతాల్లో సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పోలీస్ శాఖ, పశు సంవర్థక శాఖ సిబ్బంది సమన్వయంతో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల ఐక్యత, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టి శాంతి భద్రతల సమస్య సృష్టించే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఎస్ఐలు గోపాల్ రావు, శంకర్, జయకర్, మతపెద్దలు హాఫీస్ ఖాన్, గోలి మధుసూదన్ రెడ్డి, హాశం, అహ్మద్ కలీం, బండారు ప్రసాద్, క్రిస్టోఫర్, శౌరయ్య, ఎలిజల నరసింహ, సమద్, బషీర్, అమీర్, అభిమన్యు శ్రీను, బాబా, ఇబ్రహీం పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే మోదీ ధ్యేయం



నల్లగొండ టూటౌన్ : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



చిట్యాల : మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : రైతుల అభ్యున్నతే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ధ్యేయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పంటల గిట్టుబాటు ధరను మూడింతలు పెంచిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వాటిని కొనుగోలు చేసే బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. రైతుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మాలె వెంకట్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యాంసుందర్, జిల్లా నాయకులు పిల్లి రామరాజు యాదవ్, గడ్డం మహేష్, మిర్యాల వెంకటేశం, బైరు సత్తయ్య, భవనం మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి

చిట్యాల: రైతుల సంక్షేమానికి కేంద్రం ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంట ఉత్పత్తులకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాలలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వర్షిత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్నగౌడ్, వాసుదేవ్, గంజి గోవర్ధన్, రామకృష్ణ, కందాటి చంద్రారెడ్డి, కంచర్ల శంకర్‌రెడ్డి, పాలకూర వెంకటేశం పాల్గొన్నారు.

ముగిసిన వేసవి కరాటే శిక్షణ శిబిరం



కరాటే ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



సర్టిఫికెట్లు అందజేస్తున్న నాంపల్లి కనకారావు

నల్లగొండ టూటౌన్: షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గత నెల 15 నుంచి నిర్వహించిన వేసవి కరాటే శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ముగింపు రోజు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులకు 45 రోజులపాటు కరాటేలో మెళకువలు నేర్పించామని తెలిపారు. కార్యక్రమంలో కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులు ఎస్.రక్షిత, ఎం.దేవాన్ష్ నందన్‌రెడ్డి, ఎస్.వర్షిత, ఎ.విక్రం ఆదిత్య, డి.ఇంద్రారెడ్డి, జి.సాహిత్, ఎ. ప్రణవ్ పాల్గొన్నారు.

1న రక్తదాన శిబిరం

నల్లగొండ: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జూన్ 1న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని యువత, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

విరాళం అందజేత

మర్రిగూడ: మేటిచందాపురం పరిధి ఇందూర్తి గ్రామంలో గ్రామ బొడ్రాయి తృతీయ వార్షిక మహోత్సవం సందర్భంగా రూ.5లక్షల విరాళాన్ని గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కుంభం ప్రీతి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో చెరుకు లింగంగౌడ్, యాదగిరి, హుస్సేన్ పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ధర్నా చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడానికి కుట్ర చేస్తోందని, దాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత వ్యవసాయ కార్మికులపై ఉందన్నారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొజ్జ చిన్న వెంకులు, దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, చింతపల్లి మారయ్య, గండమల్ల రాములు, పెంటమల్ల సుకన్య, మన్నె భిక్షం పాల్గొన్నారు.

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

- కనగల్ మండలంలో 6.70 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ
- అత్యధిక కొనుగోళ్లు జి.యడవెల్లి కేంద్రంలో..



లారీలో ధాన్యం లోడ్ చేస్తున్న హమాలీలు

కనగల్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం పల్లెల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. కనగల్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన 25 ఐకేపీ కేంద్రాల ద్వారా 6817 మంది రైతుల వద్ద నుంచి 5,53,770 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలో రూ.128 కోట్ల నగదు జమచేశారు. అదేవిధంగా కనగల్ పీఏసీఎస్ ద్వారా 1300 మంది రైతుల నుంచి లక్ష క్వింటాళ్లు, జి యడవల్లి పీఏసీఎస్ 100 మంది రైతుల నుంచి 13వేల క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించారు. మరో 3 లక్షల క్వింటాళ్ల వరకు రైతుల నేరుగా రైస్‌మిల్లుల్లో ధాన్యం విక్రయించినట్లు సమాచారం. మొత్తం దాదాపు 6.70 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించారు.

జిల్లాలోనే అత్యధికం..

జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా కేవలం కనగల్ నుంచే అత్యధికంగా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. కనగల్ మండలంలోని .జి యడవెల్లి కేంద్రంలో అత్యధికంగా 651 మంది రైతులు నుంచి 56,580.80 క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. అతి తక్కువగా లింగాలగూడెం కొనుగోలు కేంద్రంలో 166 మంది రైతుల నుంచి 11,111.60 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశారు. సన్నాలు కనగల్ మండల కేంద్రంలో 79 మంది రైతుల నుంచి 5 వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించడంపై ఏపీఎం హరి, సీసీలు, నిర్వాహకులను డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అభినందించారు.

కొనుగోళ్లు ప్రశాంతంగా జరిగాయి



జిల్లాలోనే అత్యధికంగా కనగల్ మండలంలో 25 ఐకేపీ కేంద్రాల ద్వారా 553770.40 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించాం. ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రశాంత వాతవరణంలో ధాన్యాన్ని సేకరించాం. జిల్లాలోనే కనగల్ ముందు వరుసలో ఉండడం సంతోషంగా ఉంది. –సంకు హరి, ఏపీఎం కనగల్

భారత సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చండూరు: ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం వీరోచిత పోరాటం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం చండూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్ జరిపి దేశంలో ఉగ్రవాదులు అడుగుపెట్టాలంటే వణికేలా చేశారన్నారు. దేశాన్ని కాపాడుతున్న త్రివిధ దళాలకు వందనాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పట్టణాధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, సుదర్శన్, శ్రీహరి, యాదగిరి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్రామ్‌రెడ్డి, గణేష్, వెంకట్‌రెడ్డి, శ్రీను, నాగార్జున, ఆంజనేయులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



ఏబీవీపీ నాయకులతో మాట్లాడుతున్న ఎంఈఓ అరుంధతి

నల్లగొండ టూటౌన్ : టాలెంట్ టెస్టుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా నాయకుడు ఆవుల సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాగర్ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో రెసోనెన్స్ స్కూల్స్ నిర్వహించిన టాలెంట్ టెస్టును ఏబీవీపీ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ హైదారాబాద్‌కు చెందిన కార్పొరేట్ విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి పరీక్షలు పెట్టకుండానే విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టాలెంట్ టెస్టులు, ఇంటర్వ్యూలు అని విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎంఈఓ అరుంధతి అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి, శివ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం



గట్టుప్పల్: పూజలో పాల్గొన్న పల్లె రవికుమార్



నార్కట్‌పల్లి : సర్వ దేవతా హోమం నిర్వహిస్తున్న అర్చకులు

గట్టుప్పల్: మండల కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ మూడో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పల్లె రవికుమార్ హాజరై కంఠమయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షుడు బండారు చంద్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, వేద పండితులు పాపయ్య శర్మ, పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

మర్రిగూడ: మండలంలోని మేటిచందాపురం గ్రామ పరిధి ఇందుర్తి గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్, నాయకులు ఏరుకొండ అబ్బయ్య, అయితగోని అశోక్‌గౌడ్, గణేశ్‌గౌడ్, లపంగి భిక్షం, దొడ్డి శ్రీను, రవీందర్‌రెడ్డి, ఏర్పుల యాదయ్య, మహమ్మద్ యాసిన్, యూసుఫ్‌అలీ, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయాల పునర్నిర్మాణ ఉత్సవాలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో గ్రామ దేవతలు శ్రీ ముత్యాలమ్మ, మారెమ్మ, కోటమైసమ్మ, కట్టమైసమ్మ ఆలయాల పునర్నిర్మాణ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో గణపతి పూజ, స్థాపిత మంటప దేవతా పూజలు, ధాన్యాధివాసం, సర్వ దేవతా హోమములు, మూలమంత్ర హోమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు హోమం మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లొడంగి శ్రవణ్‌కుమార్

నకిరేకల్: మావోయిస్టుల ఏరివేత కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ 7వ మండల మహాసభ పాల్వాయి విద్యాసాగర్ అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని ప్రకటించడం దేశ పౌరులను అంతం చేయడమేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడవలసిన ప్రభుత్వం ఆ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందన్నారు. మహాసభలో సీపీఐ మండల కార్యదర్శి గౌని లక్ష్మి, నర్సయ్య, పాల్వాయి విద్యాసాగర్, జంగయ్య, నోముల లక్ష్మారెడ్డి, ఏశబోయిన భద్రయ్య, శ్రీను పాల్గొన్నారు.

గురుకులాల సెక్రటరీని సస్పెండ్ చేయాలి

నల్లగొండ టౌన్: గురుకులాల పిల్లలతో పనులు చేయించేందుకు ప్రయత్నిస్తున్న గురుకులాల సెక్రటరీని సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రులు జోక్యం చేసుకుని దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడి



అవగాహన కల్పిస్తున్న ఏఓ పద్మజ

మునుగోడు: రైతులు తమ వ్యవసాయ భూముల్లో ప్రతిఏటా ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి పద్మజ సూచించారు. శుక్రవారం మండలంలోని రావిగూడెం గ్రామంలో పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట సాగులో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. అదేవిధంగా విత్తనాలు కొనేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం సత్యం, ఏఈఓ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నల్లగొండ టౌన్ : కండరాల క్షీణతతో బాధపడుతున్న నల్లగొండ పట్టణానికి చెందిన జంపాల గోపాల్ కుటుంబానికి హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుక్రవారం రూ. 10 వేల విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

చండూరు: గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చండూరులో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు 30 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, కోడి గిరిబాబు, కోడి సోములు, రావిరాల గణేశ్, చెరుపల్లి వీరయ్య, వెంకట్, కోడి ప్రీతి, చందన తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : సరుకులు అందజేస్తున్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు